హర్బన్స్ లాల్

వర్సెస్

పంజాబ్ రాష్ట్రం

జనవరి 23, 1996

[డాక్టర్ A.S. ఆనంద్ మరియు S.B. మజ్ముదార్, న్యాయమూర్తులు]

*శిక్షాస్మృతి, 1860:*

*సెక్షన్ 302/34 – భర్త, ఇద్దరు కుమారులచే భార్య హత్య – ముగ్గురు నిందితులను దోషిగా నిర్ధారించి, వారికి జీవిత ఖైదు విధించిన విచారణ న్యాయస్థానం – హైకోర్టు ఇద్దరు కుమారులకు సందేహం యొక్క ప్రయోజనాన్ని ఇస్తున్నది కానీ మరణించిన వ్యక్తి యొక్క భర్తను దోషిగా నిర్ణయించి మరియు శిక్షను కొనసాగించినది – అప్పీలుపై ప్రత్యక్ష సాక్షుల ప్రవర్తన వారి ఉనికి యొక్క సంభావ్యతను తారుమారు చేస్తుంది మరియు వారి సాక్ష్యాలలో వివిధ బలహీనతల వలన వారి సాక్ష్యంపై ఆధారపడటం సురక్షితం కాదు – సాక్ష్యాన్ని ధృవీకరించడం సరైనది కాదు – ఇతర ఇద్దరు నిందితులకు వర్తించిన సందేహం యొక్క ప్రయోజనం, నిందితుడు అయిన అప్పీలుదారు ఇవ్వబడలేదు – అదే ప్రమాణము అమలు చేయబడాలి – కావున న్యాయవిఘాతం – అప్పీలుదారుపై న్యాయ విచారణ సహేతుకమైన సందేహానికి మించి నిరూపించబడలేదు – అందువల్ల సందేహం యొక్క ప్రయోజనానికి అర్హమైనది – అప్పీలుదారుడిని దోషిగా నిర్ణయించి మరియు శిక్ష విధించడం – నిందితుడిని త్రోసిపుచ్చారు – సాక్ష్యాధార చట్టము – సాక్ష్యముల యొక్క విశ్లేషణ.*

క్రిమినల్ అప్పీలు అధికార పరిధి: క్రిమినల్ అప్పీలు నెం.38/1983.

క్రిమినల్ అప్పీలు నెం.449-DB/1982 యందు పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు తేదీ 6.10.82 నాడు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

K. మాధవన్ (A/C), అప్పీలుదారు తరపున.

R.S. సూరి కొరకు రణబీర్ యాదవ్, ప్రతివాది తరపున.

కోర్టు యొక్క ఈ క్రింది ఉత్తర్వు జారీ చేయబడింది:

1981 అక్టోబర్ 16/17 రాత్రి పవన్ కుమార్ మరియు దయల్ రామ్ ల తల్లి, అప్పీలుదారుని భార్య, పున్నీదేవి హత్య కేసులో పిటిషనర్ తో పాటు ఆయన ఇద్దరు కుమారులు పవన్ కుమార్, దియా  రామ్ లు విచారణకు పంపబడ్డారు. తేదీ 15.6.1982 నాడు ఇచ్చిన తీర్పులో భారత శిక్షాస్మృతి లోని సెక్షన్ 302/34 కింద ముగ్గురు నిందితులను దోషులుగా నిర్ధారించిన విచారణ న్యాయస్థానం  వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. అప్పీలు ద్వారా హైకోర్టు పవన్ కుమార్, దియాల్ రామ్ లకు సందేహ లాభమును ఇచ్చి వారిని నిర్దోషులుగా ప్రకటించింది. అయితే, అప్పీలుదారుడి  నేర నిర్ధారణను మరియు శిక్షను కొనసాగించారు.

ప్రత్యేక అనుమతి ద్వారా, అప్పీలుదారుడు తన నేర నిర్ధారణను మరియు శిక్షను ప్రశ్నించాడు.

మేము పక్షాల తరఫున వాదనలు విన్నాము మరియు రికార్డులను పరిశీలించాము.

అక్టోబర్ 16/17, 1981 న రాత్రి తన భర్త హర్బన్స్ లాల్ ఇంట్లో కాలిన గాయాలతో పున్నీదేవి మరణించిందనేది వివాదాస్పదం కాదు. అయితే అప్పీలుదారు నేరం చేసినట్లు ప్రాసిక్యూషన్ నిరూపించగలిగిందా అనేది ప్రశ్న.

ఈ ఘటనకు సాక్షులుగా PW-11 కర్తార్ సింగ్, PW-11 యొక్క మనవడు PW-12 కర్నైల్ సింగ్ లను ప్రాసిక్యూషన్ విచారించారు. కర్తార్ సింగ్ PW-11 యొక్క సాక్ష్యానికి సంబంధించిన సమర్పణలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు అతని సాక్ష్యం యొక్క విమర్శ "బలవంతం లేకుండా లేదు" అని కనుగొంది, కానీ ఆ సాక్షి యొక్క సాక్ష్యాన్ని 'విస్మరించినప్పటికీ' మృతురాలు పిటిషనర్ తో నివసిస్తున్న తన స్వంత ఇంట్లో శవమై కనిపించిందని, ఇది ఆత్మహత్య కేసు కాదని, అందువల్ల అప్పీలుదారు ఆమెను తప్పనిసరిగా సజీవ దహనం చేసి ఉండాలని పేర్కొన్నారు. అందువలన, అప్పీలుదారుని నేరనిర్ధారణను మరియు శిక్షను సమర్థించడానికి హైకోర్టు ఆ పరిస్థితులపై ఆధారపడినట్లు కనిపిస్తుంది.

మన న్యాయ స్పృహను సంతృప్తి పరచాలనే ఉద్దేశ్యంతో, మేము PW-11 కర్తార్ సింగ్ మరియు PW-12 కర్నైల్ సింగ్ యొక్క సాక్ష్యాలను పరిశీలించాము కాని వారి సాక్ష్యాలు విశ్వాసాన్ని ప్రేరేపించవు. PW-11 కర్తార్ సింగ్ ఆ రాత్రి గురించి మాట్లాడుతూ, హర్బన్స్ లాల్ ఇంటి గుండా వెళ్తుండగా, ఇంటి కిటికీ గుండా తొంగి చూడగా, పిటిషనర్ తన పాదమును పున్నీ దేవి మెడపై పెట్టినట్లు, పవన్ కుమార్ ఆమె చేతులను, దయల్ రామ్ ఆమె కాళ్ళను పట్టుకున్నారని చెప్పారు. ముఖ్యంగా మృతురాలు అరవడం లేదా హెచ్చరిక ధ్వని చేయడం అతని విషయంలో లేనప్పుడు,

PW 11 కిటికీ గుండా ఎందుకు తొంగి చూడాల్సి వచ్చిందో ఆయన వివరించలేదు, కర్నైల్ సింగ్ PW-12, PW-11 కిటికీ గుండా తొంగి చూసిన తర్వాత, తాను కూడా అదే విధంగా చూసానని, పవన్ కుమార్ పున్నీ దేవి శరీరంపై కిరోసిన్ నూనె చల్లడాన్ని గమనించానని, హర్బన్స్ లాల్ ఆమె పొత్తికడుపుపై కాలు పెట్టాడని, అతను (అంటే హర్బన్స్ లాల్) ఆమెకు అగ్గిపుల్లతో నిప్పంటించాడని కర్నైల్ సింగ్ PW-12 తెలిపారు. ఆ విధంగా, ఈ ఇద్దరు సాక్షులు కిటికీ ద్వారా తాము చూసిన సంఘటన యొక్క రెండు దశల గురించి వివరణ ఇచ్చారు. వారి సాక్ష్యాలు కృత్రిమంగా కనిపిస్తాయి. ఈ ఇద్దరు సాక్షులు సాక్షులుగా మనకు కనిపిస్తారు. వారు తమ సొంత కళ్ళతో ఒక దారుణమైన హత్యను చూసినప్పటికీ వారికి బాగా తెలిసిన కారణాల వల్ల, వారు ఎటువంటి హెచ్చరిక ధ్వని కానీ చేయకుండా తమ దారిన వెళ్లారు మరియు ఆ సాయంత్రం మాత్రమే కాకుండా మూడవ రోజు వరకు కూడా ఈ సంఘటన గురించి ఎవరికీ వెల్లడించలేదు. ఈ విధమైన వారి ప్రవర్తన, అసహజమైనది. ఇది వారి యొక్క నమ్మకము గురించి తీవ్రమైన సందేహాన్ని సృష్టిస్తుంది. DW-4, DW-5 సాక్ష్యముల నుండి PW-11 కి ఆ వార్డులో రేషన్ కార్డు కూడా లేదని, అతని పేరు కూడా ఆ ప్రాంత ఓటర్ల జాబితాలో నమోదు చేయబడలేదని తెలుస్తుంది. అందువల్ల ఈ ప్రాంతంలో ఆయన ఉనికి సందేహాస్పదంగా ఉంది. PW-11 మరియు PW-12 అనే ఈ సాక్షుల యొక్క సాక్ష్యము మమ్మల్ని ప్రభావించలేదు. హైకోర్టు కూడా వారిని నమ్మదగిన సాక్షులుగా గుర్తించినట్లు కనిపించడం లేదు. వారి ప్రవర్తన వారి ఉనికి యొక్క సంభావ్యతను తారుమారు చేస్తుంది మరియు వారి సాక్ష్యాలలో వివిధ బలహీనతల వలన వారి సాక్ష్యంపై ఆధారపడటం సురక్షితం కాదు. ప్రాసిక్యూషన్ ఆధారపడిన ఇతర సాక్ష్యము ఏమిటంటే, అప్పీలుదారు ఇంటి నుండి విస్తృతంగా కాలిన గాయాలతో కూడిన మృతదేహాన్ని వెలికితీయటం. అయితే, అప్పీలుదారుని దోషిగా నిర్ధారించడానికి ఆ పరిస్థితి సరిపోదు. ఇది నిశ్చయాత్మక స్వభావం కాదు మరియు అప్పీలుదారు యొక్క అపరాధ భావానికి మాత్రమే అనుకూలంగా ఉండదు మరియు అతని అమాయకత్వానికి పూర్తిగా అనుకూలంగా ఉండదు. ఈ పరిస్థితి పిటిషనర్ ప్రమేయంపై అనుమానాన్ని మాత్రమే కలిగిస్తుంది కాని సాక్ష్యం స్థానంలో అనుమానాన్ని అనుమతించకూడదు. PW-11 ని నమ్మని హైకోర్టు, పవన్ కుమార్, డయల్ రామ్ లకు సందేహ ప్రయోజనాన్ని ఇచ్చి, వారు విడివిడిగా నివసిస్తున్నారని వారి వివరణలను అంగీకరించి, అప్పీలుదారు మరణించిన వారితో నివసిస్తున్నాడని భావించి మాత్రమే అప్పీలుదారుని దోషిగా నిర్ధారించడంలో పొరపాటు చేసింది, అతని భార్యతో అతని సంబంధాలు దెబ్బతినడం చేత క్రిమినలు ప్రక్రియా స్మృతిలోని సెక్షన్ 313 కింద నమోదు చేసిన అప్పీలుదారు వివరణని విస్మరించబడినది, అతను ఇంట్లో కాకుండా దుకాణంలో నిద్రించేవాడు మరియు

1981 అక్టోబరు 17 న ఉదయం 10/11 గంటలకు తన భార్య మరణం గురించి తెలుసుకున్న తరువాత, అతను తన భార్య బంధువులకు సమాచారం పంపాడు. అప్పీలుదారుడు దుకాణంలో కాకుండా ఇంట్లో నివసిస్తున్నాడని చూపించడానికి ప్రాసిక్యూషన్ ఎటువంటి సాక్ష్యము చూపించలేదు. క్రిమినలు ప్రక్రియా స్మృతిలోని సెక్షన్ 313 కింద తాము విడివిడిగా నివసిస్తున్నామని పేర్కొన్న పవన్ కుమార్, దియాల్ రామ్ వివరణలను హైకోర్టు అంగీకరించి, వారికి సందేహ ప్రయోజనాన్ని కల్పించినందున, అప్పీలుదారు చెప్పినంత వరకు సాక్ష్యాలను విశ్లేషిస్తూ అదే ప్రమాణాన్ని ఎందుకు వర్తింపజేయలేదని మేము అర్థం చేసుకోలేకపోయాము.

ప్రాసిక్యూషన్ కేసులో మరో తీవ్రమైన లోపం ఉంది. కోర్టు సాక్షులు శ్రీ G.S.భుల్లార్, S.S.P. లతో పాటు పది మంది డిఫెన్స్ సాక్షుల సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకోవడం మరియు చర్చించడంలో హైకోర్టు విఫలం కావడం చాలా అనుచితమైనది మరియు మా అభిప్రాయం ప్రకారం, డిఫెన్స్ సాక్ష్యాలను విశ్లేషించడంలో వైఫల్యం న్యాయాన్ని తప్పుదోవ పట్టించడానికి దారితీసింది మరియు పిటిషనర్ తీవ్రంగా పక్షపాతంతో వ్యవహరించబడ్డాడు.

మా అభిప్రాయం ప్రకారం రికార్డులో ఉన్న సాక్ష్యాలు అప్పీలుదారుని నేరంతో ముడిపెట్టడంలో విఫలమయ్యాయి మరియు ప్రాసిక్యూషన్ పిటిషనర్ పై కేసును సహేతుకమైన సందేహం లేకుండా రుజువు చేయలేదు. అప్పీలుదారుకు సందేహం యొక్క ప్రయోజనాన్ని పొందే హక్కు ఉంది. ఈ పరిస్థితులలో అప్పీలుదారుని నేర నిర్ధారణను కొనసాగించలేము. తదనుగుణంగా, మేము ఈ అప్పీలును స్వీకరిస్తూ అప్పీలుదారు యొక్క నేర నిర్ధారణను మరియు శిక్షను త్రోసిపుచ్చాము. అప్పీలుదారు జమానాతు మీద విడుదలై ఉన్నారు. అతని జమానతునామాలు విడుదల చేయబడ్డాయి.

అప్పీలు అనుమతించబడింది.

అనువదించినవారు ARK.

అనువదించిన పేజీల సంఖ్య – 4.